www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 11, జనవరి 2026 పేజీలు:4




# యాదవులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

- ప్రతి యాదవ సర్పంచ్‌లు ఉన్నత స్థానాలకు ఎదగాలి
- యాదవ సంఘం నేతలు కురుమూర్తి యాదవ్, జి.రాములు యాదవ్
- యాదవ సర్పంచ్, ఉప సర్పంచులకు ఘన సన్మానం

వివరాలు 2లో..



# భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 10:

**భూ ఆక్రమణదారుపై చర్యలు** తీసుకోవాలని వెలికట్ట గ్రామానికి చెందిన భూ బాధితులు కోరారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో భూ ఆక్రమణపై శుక్రవారం బాధితులు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని వెలికట్ట గ్రామ శివారు జాతీయ రహదారి పక్కన 9/ఏ/3/2/3 సర్వే నెంబర్లో 30 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన వడ్లకొండ వెంకట సాయిలు అక్రమంగా ఆక్రమించి ఆయన మనవరాలు చిర్ర విశ్వమైత్రి పేరిట అక్రమ రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. వడ్లకొండ యాకయ్య, వడ్లకొండ పెద్ద రామలింగయ్య, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ సాయిలు, వడ్లకొండ కొమురమ్మలకు వారసత్వంగా సంక్రమించిన భూమికి పట్టా చేయిస్తానని నమ్మబలికి భూ పత్రాలు తీసుకున్నాడన్నారు. సదరు పత్రాలతో హద్దులు మార్చి అధికారులను నమ్మించి మాకు పట్టా చేయాల్సిన భూమిని అక్రమంగా ఆయన పేరుట చేయించుకున్నాడన్నారు. దాంతో ఆగకుండా మనవరాలు చిర్రా విశ్వమైత్రికి పట్టా చేసి వారసులకు అన్యాయం చేశాడన్నారు. ఈ విషయంలో పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ వారి మాటను ఖాతరు చేయకుండా వ్యవహరించాడన్నారు. ఇటీవల సదరు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో తాము అడ్డుకున్నామని తెలిపారు. అక్రమ పట్టాను వెంటనే రద్దు చేయాలని, దీనిపై సమగ్ర విచారణ జరిపి వారసులకు న్యాయం చేయాలని కోరారు. అర్హులకు భూమి పట్టా చేయాలని అభ్యర్థించారు. తమకు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, త్వరలో కలెక్టర్ ను సైతం కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని తెలిపారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 10:

**నిరుపేద ప్రజల సంక్షేమానికే ప్రజా ప్రభుత్వం** అంకితమై పని చేస్తోందని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. పెద్దవంగర మండలంతో పాటు పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల పోచంపల్లి కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. పేద బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు మిగతా 2లో..











# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పాలకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. పేద బలహీన వర్గాల యువతుల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకం ఆర్థిక భరోసాగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, అన్నదాతలకు అవసరమైనంత యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరేలా పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.





## యాదవులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

యాదవులు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం మాజీ చైర్మన్ పెండెం కురుమూర్తి యాదవ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాములు యాదవ్‌లు కోరారు, వనపర్తి జిల్లాలోని 14 మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీ యాదవ సర్పంచులకు, ఉపసర్పంచులకు శనివారం సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రం సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవి ఏర్పడిన యాదవులు పెద్ద సంఖ్యలో గెలవాలని వారు కోరారు, సర్పంచ్ పదవి అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు అని రాష్ట్రపతికి ఉన్న అధికారాలు సర్పంచ్కు ఉంటాయని వారన్నారు, ప్రభుత్వాలు ఏవి ఉన్న సర్పంచ్లు మాత్రం అధిక సంఖ్యలో గెలవాలని యాదవ అభివృద్ధి పథకాల సాధన కోసం తమ వంతు కృషి చేసుకోవాలని వారు కోరారు, గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో యాదవ జాతి అభివృద్ధికి పాటుపడ్డారని అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో ఉండే ప్రజా ప్రతినిధులు కూడా యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు కోరారు, యాదవులు జిల్లాలో దాదాపు 24 శాతం ఉన్నారని యాదవులు ఓటు వేసే యంత్రాలు కాదని ప్రజా ప్రతినిధులుగా గెలిచే ఆయుధా లుగా ఉండాలని వారు కోరారు, జిల్లాలో ఉండే సర్పంచులు ఉపసర్పంచులు ఒకే చోటకు చేరుకొని పండగ వాతావరణంలో ఘన సన్మానం చేసుకోవడం హర్షించదగా విషయమని వారన్నారు, వనపర్తి కి చెందిన సామాజిక సేవ వేత్త వాగ్దేవి జూనియర్ కళాశాల, యజమాని సాధు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవు లకు భోజన వసతి సర్పంచి ఉప సర్పంచ్ కు డైరీలు పంపించేశారు, ఈ కార్యక్రమంలో యాదవ ప్రజలు శ్రీకృష్ణ కమిటీ సభ్యులు జిల్లాలోని 14 మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు ఉపసర్పంచ్ లతోపాటు పెద్ద సంఖ్యల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పనులు పరిశీలించిన మంత్రి సీతక్క

మేడారం, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 10:

శనివారం రాత్రి మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్, జిల్లా ఎస్పీ, సుధీర్ రాంధాన్ కేకన్‌తో కలిసి గద్దెల వద్ద జరుగుతున్న పనులను, పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. జాతరకు ముందు సంక్రాంతి సెలవులు, ఇవ్వడంతో, భక్తులు, తాకిడి ముందస్తుగానే ఉంటుందని, రాత్రి వేళల్లో కూడా దర్శనం జరుగుతుందని, లైటింగ్ సిస్టం కూడా, ఎక్కువగా ఉండేలా చూడాలని, వివిధ



శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు, సీతక్క వెంట, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా పోలీసు అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పైడాకుల అశోక్ గారు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్, రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, మేడారం S I అచ్చ కమలాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో ప్రపంచస్థాయి గుర్తింపు

• వనపర్తి ఎంఎల్ఏ మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:



క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యతను పెంచుతాయి

• యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి • హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి • ఎస్సై జలంధర్‌రెడ్డి

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

కీడలు మనుషుల మధ్య ఐక్యతను పెంచుతాయని పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని జగత్ పల్లి ప్రీమియర్ లీగ్ పేరిట నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక సర్పంచ్ పెంటన్న యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ బంతిని విసరగా ఎస్సై బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత మద్యానికి బానిస కాకుండా తల్లిదండ్రుల ఆశయ సాధనకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. పండగలు, ప్రత్యేక రోజులను పురస్కరించుకొని క్రీడలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. క్రీడల వల్ల ఐక్యతతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఏర్పడతాయని చెప్పారు. క్రీడా ప్రాంగణాలలో స్వాగత ఫ్లెక్సీల కంటే హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ధూమపానం, మద్యపానం సేవించి వాహనాలు నడపవద్దు అంటూ ఫ్లెక్సీలు పెట్టాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదువుకొని జీవిత ఆశయాలను నెరవేర్చాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, గ్రామాల్లో గొడవలు సృష్టించే వారి పట్ల తాను కఠినంగా ఉంటానని, ఎంతటి పెద్ద వారితో చెప్పించినా వినే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఆ తర్వాత జగత్ పల్లి ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు ఎస్ఐ యుగంధర్ రెడ్డి, సర్పంచ్ పెంటన్న యాదవ్ తో పాటు గ్రామస్తులకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటన్న యాదవ్, మణిగిల్ల సర్పంచ్ పనస శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు శ్రీనివాస యాదవ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మన్యంకొండ యాదవ్, బి. చంద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడు, భాస్కర్ యాదవ్, రాజు యాదవ్, రాములు యాదవ్, బి.విష్ణు,గౌనికాడి వెంకటేష్ యాదవ్, జానంపేట తిరుపతి నాయుడు, నిర్వాహకులు శివ యాదవ్, ధోని, బాలరాజు, వెంకటేష్ సాగర్, ప్రవీణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.







## బాల్యమిత్రుడి కుటుంబానికి
# ఆర్థిక సాయం

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి), ఒరుగంటి సైదులు -జనవరి 10

పెద్దవంగర మండలంలోని చిన్నవంగరకి చెందిన బాల్యమిత్రుడు కాసోజు అమ రేందర్ చారి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతుని కుటుంబానికి 1997-98వ బ్యాచ్ బాల్య స్నేహితులు రూ.21వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూతన బాల్య స్నేహితుని కుటుంబానికి ఏదైనా సహకారం అందించాలని నిర్ణయించుకొని, అందరు కలిసి జడ్పీహెచ్ఎస్ పెద్దవంగరలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన జాటోత్ రమేష్, అబ్బాడి రమేష్ రెడ్డి, సంపత్, స్వామి, లక్ష్మణ్, రాయరాపు రమేష్, లలిత, మేనకా, రాధికా, శ్రీనివాస్, కళ్యాణి, సోమన్న, కొమరమల్లు, రాము, ప్రవీణ్, మహేష్, సతీష్, లింగన్న పదవ తరగతికీ చెందిన బాల్యమిత్రులుతన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అదజేశారు.



## డాక్టరేట్ అవార్డు అందుకున్న
# కుమ్మరి రామ్మూర్తి

• జర్నలిజం, సామాజిక సేవకు తగిన గుర్తింపు • మ్యాజిక్ మరియు ఆర్ట్ యూనివర్సిటీ హర్యానా వారిచే పొందిన డాక్టరేట్ • వడ్డె కొత్తపల్లి గ్రామంలో తొలి డాక్టరేట్ అవార్డు పొందిన ఏకైక వ్యక్తి

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 10:

పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మరియు సామాజిక సేవలో కుమ్మరి రామ్మూర్తికి గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది. శనివారం హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ లో జరిగిన డాక్టరేట్ అవార్డు ఫంక్షన్‌లో తెలంగాణకు చెందిన కుమ్మరి రామ్మూర్తి జర్నలిస్ట్ మరియు సామాజిక సేవ లో గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డా.రామ్మూర్తి మాట్లాడుతూ.. జర్నలిస్ట్ మరియు సామాజిక సేవలో ఇంత గొప్ప గౌరవం దక్కడం ఎంతో గర్వకారణం అని, ఇది మా గ్రామ మరియు మండల ప్రజలకు అంకితమని అన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 10:

తొర్రూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రామ్ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం స్నేహానివాస్ అనాధాశ్రమంలో ఒక క్వింటా బియ్యం నిత్యవసర సరుకులు అలాగే మధ్యాహ్న భోజనం అందించారు.వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో దామెర శ్రీదేవి సరీష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ప్రతినిధులు విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి,రమేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం అసాధ్యం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటాన్‌చెరు అసెంబ్లీ ఇంచార్జి అడెల్లి రవీందర్

(నేటి ఫోకస్‌న్యూస్, భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 10:

హిందూ సమాజాన్ని సంస్కృతిని విచ్చిన్నాం చేయడం ఎవ్వరి వల్ల కాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పర్కొన్నారు. సోమనాథ ఆలయం ధ్వంసం చేసి 1000 సంవత్సరాలు అయినా సందర్భంగా ఆలయం తిరిగి నిర్మించబడి పూజలందుకుంటున్న సందర్భంగా ఆలయం నిరంతరం అభివృద్ధి చెందాలని శివాలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని జాతీయ పార్టీ పిలుపు మేరకు బీరంగూడ శంబులింగేశ్వరా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సోమనాథ ఆలయం 1000 సంవత్సరాల క్రితం మత చందస వాదులచే ధ్వంసం చేయబడిన తర్వాత పునర్మించి పూజలు అందుకోవడం హిందూ సంస్కృతిని ద్వాంసం చేయడం ఎవ్వరికి సాధ్యం కాదని నిరూపితం అయ్యిందని పేర్కొన్నారు. దేవాలయాల రక్షణ అభివృద్ధికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందువుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీరంగూడ డివిజన్ కన్వీనర్ ఆగరెడ్డి, కోకోన్వీనర్ రమేశరెడ్డి, రఘు పటేల్ కిరణరెడ్డి, లక్ష్మయ్య, సూర్యకాంత్, బంటు ప్రవీణ్, సారా నవీన్ భక్తులు పాల్గొన్నారు



# తొర్రూరు మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేస్తాం

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 10



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేసి బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షత వహించగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఖచ్చితంగా ఒంటరిగానే పోటీ చేస్తామని, ఈమేరకు పక్కాగా ప్రణాళికలు రచిస్తున్నామని, గత పార్లమెంటు ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలో సుమారు ఐదు వార్డుల్లో అధికార పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించామని అదే పోరాట స్ఫూర్తిని అనుసరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు కష్టపడి పని చేసి ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపి జనగామ జిల్లా ఇంఛార్జి కట్టా సుధాకర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ నిర్ణయం మేరకు పార్టీ సూచనలకనుగుణంగా పనిచేయాలని ఆయన కోరారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీ తొర్రూరు అని, రాబోయే ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పోటీ చేసి తొర్రూరు మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేస్తామని దీని కోసం తాను ప్రత్యేక దృష్టి సారించానని ఎన్నికలు పూర్తయ్యేవరకు ఇక్కడే ఉండి కార్యకర్తలకు అండగా ఉంటామని అన్ని విధాలా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం నియోజకవర్గంలో సర్పంచ్,ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యులుగా గెలిచిన వారికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, దేవరాయ ఎల్లయ్య, సీనియర్ జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవి బాబు, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్, ధరావత్ శ్రీనివాస్, కన్నెకంటి కృష్ణారెడ్డి, కె.పులేందర్,సిహ్వాచ్. సత్యనారాయణ,వివిధ మండలాల అధ్యక్షులు నూనె అనిల్,గట్టు రాంబాబు,భాస్కరాచారి,పులిగిల్ల ఉపేందర్,బస్వ భాస్కర్, బీజేపీ జిల్లా నాయకులు వద్లకొండ రవి,గద్దం నరేందర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాపాక ప్రశాంత్,కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, సంతోష్, కొండా యాకన్న,భాస్కర్ నాయక్, దూకుంట్ల విజయ, బొడిగే శోభ,పట్టణంలోని సీనియర్ నాయకులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు గడల శేఖర్, గంధం రాజు, గట్ల భరత్,విజయ్ కుమార్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, నర్కుటి ఛలపతి రాజ్, తూర్పాటి సాయి ముకేష్, జలగం రవి, మెండీస్, శివ గణేష్, శ్రీనివాస్, సిరిపాటి విశాల్, గుండా సురేష్, పెండ్యాల గణేష్, ఈర్ల రాజు, అమరేందర్, మంచాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## నాచారం సివరేజ్ పనుల్లో భారీ అవకతవకలు

నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

నాచారం డివిజన్ ఎర్రకుంటలోని పటేల్‌కుంట చెరువులోకి మురుగునీరు చేరకుండా చేపట్టిన సివరేజ్ డైవర్షన్ పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం బయటపడింది. కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం చేపట్టిన ఈ పనులు మూడేళ్ల క్రితం ప్రారంభమై, సుమారు 80 శాతం పూర్తయ్యాక మధ్యలోనే నిలిచిపోయాయి.సరైన లెవెల్, డిజైన్ లేకుండా పనులు చేపట్టడంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కార్పొరేటర్ ఫిర్యాదు మేరకు విజిలెన్స్ సిఐ అమృత్ రెడ్డి, ఏఈ రోహిత్ రెడ్డి, ఇరిగేషన్ ఏ ఈ ఆంజనేయులు తదితరులు పటేల్‌కుంట చెరువు వద్ద క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ పనులు అధికారుల, కాంట్రాక్టర్ తప్పిదాల వల్లే అసంపూర్తిగా మిగిలాయని ప్రాథమికంగా తేల్చారు. పూర్తి నివేదికను జిహెచ్ఎంసి కమిషనర్‌కు అందజేస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.సరైన డిజైన్‌తో పనులను మళ్లీ పూర్తి చేసి చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. ఈ తనిఖీల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, మంగోల్ శివకుమార్, చంద్రశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవసంతాలను విజయవంతం చేయాలి

- సిపిఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్



(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 10:

సిపిఐ పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాలను ఈనెల 18న ఖమ్మంలో నిర్వహిస్తున్నారని సంగారెడ్డి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్. దశరథ్ కోరారు. శనివారం సంగారెడ్డి గంజి మైదానం లోని గాంధీ విగ్రహం ముందు సిపిఐ శతాబ్ది ఉత్సవాల కరపత్రాలను సిపిఐ నేతలతో కలిసి సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సిహెచ్. దశరథ్ మాట్లాడుతూ 1925 సంవత్సరంలో భారత దేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది అన్నారు. దేశ స్వాతంత్రం కోసం సిపిఐ నేతలు ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల కోసం ప్రజా వ్యతిరేక విజ్ఞానాలపై ఎప్పటికప్పుడు అనేక పోరాటాలను చేస్తూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజల సమస్యలను పరిష్కరించిన ఘనత సిపిఐ దన్నారు. సిపిఐ శతవసంతాల సభకు సంగారెడ్డి జిల్లా లోని సిపిఐ నాయకులు కార్యకర్తలు అనుబంధం సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, సిపిఐ నాయకులు బాలరాజ్, రవికాంత్, అజీమ్, రవి, యాదయ్య పాల్గొన్నారు.